ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే సబిత రంజాన్ శుభాకాంక్షలు

బడంగ్‌పేట్, మార్చి 30: మహేశ్వరం నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ ఎమ్మెల్యే పీ. సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులంతా ప్రశాంతంగా ప్రార్థనలు చేసుకుని సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరారు. రంజాన్ అంటేనే శాంతికి ప్రతీక అన్నారు.

రాజ్యాంగాన్ని ప్రచారం చేయాలి

చిక్కడపల్లి, మార్చి 30 : భారత రాజ్యాంగాన్ని పల్లెపల్లెనా కళాకారులచే ప్రచారం చేయాలని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్‌కే హాల్లో ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా భారత రాజ్యాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు అంచనా వేయగలిగేది మన శ్రమ దేశ ప్రణాళికలు శాస్త్రీయ పరమైన సరికొత్త ఆలోచనలతో సాంస్కృతిక విధానానికి పునాదులు వేయాలన్నారు. రాజ్యాంగానికి మతశక్తులనుంచి కాపాడుకోవడం కళాకారుల కర్తవ్యం అని అన్నారు. కార్యక్రమంలో కళాకారుల జేఏసీ చైర్మన్ మురళీధర్ దేశ్‌పాండే, జి. నరేశ్, టీపీఎస్‌కే నాయకులు పి. నాగేశ్వరరావు, మహేశ్‌దుర్గే, డప్పు స్వామి, రాజయ్య గౌడ్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్, బ్రహ్మణి, వెంకట్ కోన పాల్గొన్నారు

ఘనంగా ఉగాది వేడుకలు

- షడ్రుచుల పచ్చడి ఆరగింపు
- ఆలయాల్లో పంచాంగ శ్రవణం
- పలుచోట్ల కవి సమ్మేళనాలు

కందుకూరు,మార్చి 30 : మండలంలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీ విశ్వా వసు నామ సంవత్సరానికి స్వాతం పలికారు. ఉగాది రోజున ఇంటిని పసుపు, కుంకుమలతో పూలు, మామిడి తోరణాలతో అలంకరించారు. పూజ మండపాలను ఏర్పాటు చేసుకొని ఇష్ట దైవాన్ని ప్రతిష్టించి ధూప దీప నైవేధ్యాలను సమర్పించారు. అనంతరం షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడిని ఆనవాయితీగా సేవించారు. మండలంలోని 35 గ్రామపంచాయతీలతోపాటు అనుబంధ గ్రామాల్లో ప్రజలు దేవాలయా వద్దకుళ

కందుకూరు మండలకేంద్రంలో..

వెళ్లి పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ సంవత్సరం తమ పేరిట అనుకూలంగా ఉందా? లేదా? అని తెలుసుకున్నారు. రైతులు వర్షాలు, పంటల వివరాలను పండితులనడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పంచాంగ శ్రవణం

సైదాబాద్ : శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మలక్‌పేట, యాకత్‌పురా నియోజకవర్గాల పరిధిలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణాన్ని అర్చకులు, పురోహితులు ఘనంగా నిర్వహించారు. భక్తులు వేలాదిగా పాల్గొని ఆదాయ, వ్యయాలను రాశుల వారీగా అడిగి తెలుసుకున్నారు. సంతోష్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు ఉచితంగా నూతన పంచాంగ పుస్తకాలను అందజేశారు.

ఉగాది పచ్చడి పంపిణీ, అన్నదానం

శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని సీనియర్ సిటిజన్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీనగర్‌కాలనీలో ఉగాది పచ్చడి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐఎస్ సదన్ డివిజన్



కందుకూరు : కొత్తగూడలో ప్రజలకు పంచాంగ శ్రవణం వినిపిస్తున్న పండితులు

సెక్రటరీ నేరెళ్ల ప్రసాద్‌రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది కవి సమ్మేళనం..

సాహిత్యం.. సమాజ మార్పునకు దోహదపడాలి : కొలకలూరి ఇనాక్

సైదాబాద్ : సాహిత్యం సమాజంలోని అసమానతలను సరి చేయడానికి, సామాజిక ఒడిదుడుకులను, రుగ్మతలను నయం చేయడానికి ఉపయోగపడాలని, అలాంటప్పుడే అది అభ్యుదయ సాహిత్యంగా పరిగణించబడుతుందని డాక్టర్ కొలకలూరి ఇనాక్ అన్నారు.

సైదాబాద్ : పాదచారులకు అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత తదితరులు

ఆయన మాట్లాడుతూ.. సాహిత్యం కేవలం మానసిక ఉల్లాసాన్ని కలిగించేదిగా ఉంటే సరిపోదని, మనిషికి చైతన్యాన్ని కలిగించేదై ఉండాలన్నారు. కార్యక్రమానికి మహేశ్‌దుర్గే అధ్యక్షత వహించగా రేఖా రెడ్డి, కొండా రవీందర్ కవి సమ్మేళనం నిర్వహించారు. కవి, రచయిత, సాహిత్య అనువాదకులు డాక్టర్ ఎలనాగ, తెలంగాణ సాహితీ రాష్ట్ర కార్యదర్శి కటుకోజ్వల ఆనందాచారి, తంగిరాల చక్రవర్తి, దశరథ రామయ్య, వెంకటనారాయణ, షేక్ సలీమా, సయ్యద్ ముజాహిద్ అలీ, సులోచన, ఎంజీ సరస్వతి దేవి, వంశీకృష్ణ, రవికుమార్, విజయశ్రీ, పద్మారెడ్డి, 35 మంది కవులు పాల్గొని కవితలను వినిపించారు.

సైదాబాద్ : సంతోష్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు

సైదాబాద్ : ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు

కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉగాది పండుగ రోజు సీనియర్ సిటిజన్స్ సర్వీసెస్ ట్రస్ట్ సభ్యులు శేషగిరిరావు పాదచారులు, పేదలకు అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సంతోష్‌నగర్‌లోని ఆలంఖుండ్ మీర్ భవన్‌లో ఆదివారం తెలంగాణ సాహితీ- ప్రజా సాంస్కృతిక కేంద్రం(టీపీఎస్‌కే) సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇనాక్ ముఖ్య అతిథిగా హాజరై

మలక్‌పేట హరిహరక్షేత్రంలో పంచాంగ శ్రవణం చేస్తున్న ఆలయ అర్చకులు

మార్నింగ్ వాకర్స్‌కు సదుపాయాలు కల్పిస్తా..

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో హరిణ వనస్థలి పార్క్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

మన్సూరాబాద్, మార్చి 30: ఆటోనగర్‌లోని మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్క్‌లో మార్నింగ్ వాకర్స్‌కు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మహావీర్ హరిణ వనస్థలి పార్క్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్కులో వాకర్స్ కోసం ఓపెన్ జిమ్, వాటర్ ప్యూరీఫైడ్ ప్లాంటు, యోగా చేసుకునేందుకు షెడ్డును నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హరిణవనస్థలి నేషనల్ పార్క్‌కు ప్రతిరోజూ సుమారు 500 మంది వాకర్స్ వస్తున్నారని అన్నారు. రెండు మూడు రోజుల్లో పార్క్‌ను సందర్శించి వాకర్స్ సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జగదీశ్ యాదవ్, కార్యదర్శి వెంకట్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యోగా సాధన అధ్యక్షుడు లింగారెడ్డి, లక్ష్మారెడ్డి, సునీల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉగాది

ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీలో పంచాంగం వింటున్న కాలనీవాసులు

ఎల్బీనగర్ : నియోజకవర్గ వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్నేహపురి కాలనీ, కోదండరామ్‌నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో, మోహన్‌నగర్ హనుమాన్ దేవాలయం, ఆర్టీసీ కాలనీలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నివాహించారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. వచ్చే నెలలో నిర్వహించే శ్రీరామనవమి పండుగ కరపత్రం విడుదల చేశారు, కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పెంటారెడ్డి, సెక్రటరీ సాంబయ్య, ఆలయ చైర్మన్ సోమ నర్సయ్య, రమేశ్, యాదగిరి, కిరణ్‌గౌడ్, శివచారి, నాయకులు మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ డివిజన్ సూర్యనగర్ కాలనీ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో..

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

సైదాబాద్, మార్చి 30 : ప్రజల నమ్మకానికి అనుగుణంగా సేవలందించడమే ధ్యేయంగా పని చేస్తామని తిరుమల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సంతోష్‌నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల బ్యాంక్ మూడవ శాఖను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తిరుమల బ్యాంక్‌ని స్థాపించి 27 ఏండ్లు పూర్తి చేసుకున్నామన్నారు. త్వరలో తెలంగాణలో మూడు బ్రాంచ్‌లతో పాటు తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఏడవ బ్రాంచ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. వినియోదారులకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారి శోభనాద్రి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్‌లో తిరుమల బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

కందుకూరు, మార్చి 30 : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని మండలంలోని అగర్‌మియాగూడ మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అన్నారు. అగర్‌మియాగూడలో నిర్వహిస్తున్న ఏపీ ఎల్ క్రికెట్ లీగ్ సీజన్-8 ముగింపు సందర్భంగా ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. విన్నర్‌గా నిలిచిన దన్నారం తరుణ్‌రెడ్డి జట్టుకు రూ. 30 వేలతో పాటు ట్రోఫీ అందజేశారు. రన్నర్‌గా నిలిచిన అందె అజయ్ యాదవ్ జట్టుకు రూ. 15 వేలతో పాటు ట్రోఫీని లిక్కి జంగారెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్రీడలకు సహకరించిన దాతలు గోసుల కొండల్‌రెడ్డి, మున్నా, అందె ప్రవీణ్ యాదవ్, చింతకింది రవీందర్, నీరటి పాండు, ఢిల్లీ దేవేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రేవంత్‌రెడ్డి

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ఉప్పల్, మార్చి 30: చిల్కానగర్ డివిజన్లోని పలు మసీదుల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. చిల్కానగర్ డివిజన్లోని పెద్ద మసీదులో, బీరప్పగడ్డ, కళ్యాణ్పురి ఇందిరానగర్ కాలనీ వద్ద ఉన్న దర్గాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, జగన్, ఫోటో బాలు,శ్యామ్, మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి వెండి నాగాభరణం బహుకరణ

బడంగ్‌పేట్, మార్చి 30: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్‌లోని రామలింగేశ్వర స్వామి వారికి ఉగాది సందర్భంగా ఆదివారం బాలాపూర్‌కు చెందిని సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కుమారులు శివకాంత్ రెడ్డి దంపతులు, ఓంకాశిరెడ్డి దంపతులు లక్షా యాభై వేల రూపాయల విలువైన వెండి నాగాభరణాన్ని బహూకరించారు. మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతానరసింహారెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, పగడాల ఉమేశ్, నరహరిగౌడ్, ఇక్కే శ్రీశైలం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌కు వెండి నాగాభరణాన్ని అందజేస్తున్న దాతలు

శిల్పారామంలో ఉగాది ఉత్సవాలు

కొండాపూర్ : విశ్వావసు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్‌లోని శిల్పారామంలో ఉగాది వసంతోత్సవాలను నిర్వహించారు. సంపాదకులు, జ్యోతిష్కులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ హాజరై పంచాంగ పఠనం చేశారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జీ కిషన్ రావు కమలాకర శర్మను సన్మానించారు. అపర్ణ ధూళిపాళ్ల శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అలరించింది. ఆరుషి, శ్రీనిక, యా మిని, సురభి, అనన్య, నిత్యశ్రీ, శ్రీకృతి ప్రదర్శించి మెప్పించారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, మార్చి 30: అప్పుల బాధ తో తాగుడుకు బానిసైన ఓ వ్యక్తి ఎంఎం టీఎస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. లంగర్‌హౌస్ ప్రాంతానికి చెందిన ప్రభాకర్ కుమారుడు భానుచందర్(34) జ్యువెలరీ షాపులో పనిచేస్తాడు. శనివా రం అర్ధ రాత్రి శివరాంపల్లి-బుద్వేల్ రైల్వే స్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లక్ష్మణాచారి తెలిపారు

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

జవహర్‌నగర్, మార్చి 30: ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... బాలాజీనగర్‌లో మక్కల అభిషేక్, సోదరి భార్గవితో కలిసి అమ్మమ్మగారి ఇంట్లో ఉంటున్నారు. ఈనెల 28న పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పత్రాలు కొనేందుకు భార్గవి (18) దుకాణానికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. సోదరుడు అభిషేక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు..

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం : సీఐ

మన్సూరాబాద్, మార్చి 30: రోజురోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మీర్‌పేట సీఐ కే.నాగరాజు అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారా స్టేట్స్ కాలనీలో సామాజిక కార్యకర్త గంగదాసు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రధాన కూడళ్ళు, బస్ స్టాపుల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సామాజిక కార్యకర్తలు ముందుకు రావాలన్నారు. అనంతరం కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బీజేపీ నాయకుడు సామ రంగారెడ్డి సామాజిక కార్యకర్త గంగదాసు కృష్ణారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కాలనీ మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, కాలనీవాసులు వెంకటాద్రి, గంజి ప్రకాశ్, శేఖరయ్య, మేకల వెంకట్‌రెడ్డి, ప్రసాద్ రావు, అనంతరెడ్డి, ఎన్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

సహారా స్టేట్స్ కాలనీలో చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నీవా నాగరాజు తదితరులు

ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి..

బడంగ్‌పేట్, మార్చి 30: ఆస్తిపన్ను చెల్లించి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ సరస్వతి ప్రజలను కోరారు. ఆస్తిపన్ను చెల్లించడానికి ఈనెల 31 వరకు అవకాశం ఉందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పేరుకుపోయిన ఆస్తిపన్ను వడ్డీపై 90శాతం రాయితీ కల్పించామని, ఈ అవకాశాన్ని గృహ, వాణిజ్య వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్ఆర్ఎస్(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్)2020 సంవత్సరంలో 1000 రూపాయలు ఫీజు చెల్లించిన వారు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, లింకు డాక్యుమెంట్లు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేసి ఈనెల 31 వరకు ప్లాట్‌ను క్రమబద్ధీకరించుకోవాలని పేర్కొన్నారు.

ఉగాది విశిష్టతను చాటిన అష్టావధానం

అష్టావధానం కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 30 : విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఆదివారం రసతరంగిణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం ప్రముఖ అవధాని డాక్టర్ బులుసు అపర్ణ అష్టావధానం చేశారు. ఈ సందర్భంగా అష్టావధానం అందరినీ ఆకట్టుకున్నది. డాక్టర్ టీకే చూడామణి సంచాలకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, మరుమాముల దత్తాత్రేయ శర్మ, సత్యప్రసాద్, డా. వారిజ రాణి, డా.వాసుదేవ రావు, సరస్వతీ రామ శర్మ, సాధన నరసింహాచార్య, డాక్టర్ అవుసుల భాను ప్రకాశ్, రసతరంగిణి అధ్యక్షులు చిలకమర్రి కిశోర్, కార్యదర్శి టీకేవీఎన్ ఆచార్యులు, కోశాధికారి వంగల రంగనాథ్, పెద్ద ఎత్తున ప్రేక్షకులు పాల్గొన్నారు.

శుభోదయ కాలనీ నూతన అధ్యక్షుడిగా శ్రీకాంత్‌గౌడ్

చంపాపేట, మార్చి 30: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శుభోదయ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గ్యారల శ్రీకాంత్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసులు తనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీలోని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులుగా పాముల మల్లేశ్, శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్‌గౌడ్, కార్యదర్శిగా విజయరెడ్డి, సహాయ కార్యదర్శిగా పరమేశ్ సాగర్ నియామకమయ్యారు.

వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

కాచిగూడలో చలివేంద్రం ప్రారంభోత్సంలో పాల్గొన్న డాక్టర్ శిలిషయాదవ్, సునీల్ బిడ్లన్

కాచిగూడ, మార్చి 30: వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని కాచిగూడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ శిరీష యా దవ్ అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సునీల్ బిడ్లన్ ఆధ్వర్యంలో కాచిగూడలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ ఓం ప్రకాశ్‌యాదవ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని దానాల కంటే నీటి దానం గొప్పదని, ప్రజలు నీటిని పొదుపుగావాడి, ఇతరుల దాహార్తిని తీర్చాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 36 ఏళ్లుగా కుద్విగూడలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సునీల్‌ను ఆమె అభినందించారు. కార్యక్రమంలో నాగేందర్‌బాబ్జీ, మహేశ్‌కుమార్, బబ్లూసింగ్, ఆంటోని, రమేశ్, సతీశ్, శ్రీ కాంత్ యాదవ్, రాజేశ్ పాల్గొన్నారు

రంజాన్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టండి : ఎమ్మెల్యేలు

రంజాన్ పండుగ నేపథ్యంలో ప్రార్థనం కోసం ఈద్గా మైదానంలో ఏర్పాట్లపై తెలుసుకుంటున్న నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్

ప్రార్థనల ఏర్పాట్ల కోసం గోల్కొండ, టోలీచౌకి, నాన్నల్‌నగర్ ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, తదితరులు

మెహిదీపట్నం మార్చి 30 : రంజాన్ పండుగ ప్రార్థనల కోసం మసీదులు, ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని నాంపల్లి, కార్వాన్ ఎమ్మెల్యేలు మహ్మద్ మాజిద్ హుస్సేన్, కౌసర్ మొయినుద్దీన్‌లు కోరారు. ఈ మేరకు ఆదివారం నాంపల్లి నియోజకవర్గంలోని మల్లేపల్లి, మాసబ్ ట్యాంక్, ఫస్ట్ లాన్సర్, ఆసిఫ్‌నగర్, మెహదీపట్నం ప్రాంతాల్లో మహ్మద్ మాజిద్ హుస్సేన్, గోల్కొండ, టోలీచౌకి, నాన్నల్ నగర్ ప్రాంతాల్లో కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొయినుద్దీన్‌లు పర్యటించారు. సామూహిక ప్రార్థనల సందర్భంగా ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.